



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను
మన దునియా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తుంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 247 | మే 4 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





## సెలవు దినాల్లో మొరం మాఫియా.

జిల్లాలోని నియోజకవర్గాల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నా జిల్లా గనుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అక్రమమని తెలిసినా అనుమతులిస్తూ మామూళ్ల మత్తులో జోగుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మామూళ్లు.. ఇక్కడ మామూలే..!

### అక్రమమని తెలిసినా అనుమతులిస్తున్న మైనింగ్ అధికారులు !

### జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక, ఎర్రమట్టి, సుద్ద గనుల అక్రమ తవ్వకాలు

### దగ్గరుండి నడిపిస్తున్నారంటూ పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులపై ఆరోపణలు

### వాహనాలు ఓవర్‌లోడ్‌తో వెళ్తున్నా పట్టించుకోని మైనింగ్, రవాణా, రెవెన్యూ శాఖలు

**మన దునియా, ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 03**

నిజామాబాద్ జిల్లా జిల్లాలోని రూరల్, నియోజకవర్గాల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నా జిల్లా గనుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అక్రమమని తెలిసినా అనుమతులిస్తూ మామూళ్ల మత్తులో జోగుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ఫిర్యాదు చేస్తే తమకు సం బంధంలేదంటూ మైనింగ్, రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని మండిపడుతున్నారు. ఎప్పుడో లీజు పొంది, దాని గడువు ముగిసినా ఇంకా గనుల తవ్వకాలు జరుపుతున్న వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని సమాచారం. అధికారులు కేవలం మైనింగ్ దందాకు అనుమతులివ్వడం తప్ప.. వారు చేసే ది అక్రమమా..? లేదా..?అనే దానిపై కనీస విచారణ కూడా చేపట్టడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.మా మూళ్లు ఇవ్వకపోతేనే తనిఖీలు చేస్తారని.. వారు అడిగినంత చెల్లిస్తే తనిఖీల ఊసే ఎత్తరని మైనింగ్ అధికారుల తీరుపై జిల్లాప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుద్ద గనులు, ఎర్రమట్టి, కంకర దం దాలను అక్రమంగా నడిపించే వారు ఓవర్ లోడ్‌తో వాహనాలను తరలిస్తున్నా మైనింగ్, రవాణా, రెవెన్యూ శాఖ ల అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అనంతరం ప్రజల నుంచి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో.. రాత్రి పగలు ఆదివారం, జోరుగా, మొరం దందా, ఓవర్‌లోడ్‌తో వాహనాలు వెళ్లకుండా రెవెన్యూ, రవాణా శాఖ అధికారులు జాగ్రత్త పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

**రెన్యువల్..**

జిల్లాలోని మోపాల్ ,సెగ్మెంట్, దుద్యాల మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ గనుల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. సిర్పూర్ ని 2,000 ఎకరాలను ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రతిపాదించింది. అయితే ఆ భూములను

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు... ఏమిటీ టెక్నాలజీ...?

### ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా ఫైబర్ ఆప్టిక్ డ్రోన్ల వినియోగం

### ఎలక్ట్రానిక్ జామింగ్‌కు చిక్కని కొత్త తరహా ఆయుధాలు

### డ్రోన్ దాడిలో ఇజ్రాయెల్ సైనికుడి మృతి, పలువురికి గాయాలు

### ఈ డ్రోన్లను ఎదుర్కోవడానికి వలలు ఏర్పాటు చేస్తున్న ఇజ్రాయెల్

### చౌకైన ఈ డ్రోన్లను 'అదృశ్య కిల్లర్లు'గా అభివర్ణన

ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణలో హిజ్బుల్లా సరికొత్త, ప్రమాదకరమైన ఆయుధాన్ని ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్‌కు ఏమాత్రం చిక్కని ఫైబర్



## 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికలు: కౌంటింగ్... బెంగాల్, తమిళనాడుపైనే అందరి దృష్టి

### బెంగాల్, తమిళనాడు సహా ఐదు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం

### తమిళనాడులో నటుడు విజయ్ పార్టీ టీవీకే రాకతో మారిన రాజకీయ సమీకరణాలు

### బెంగాల్‌లోని ఫాల్టాలో రీపోలింగ్ కారణంగా 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు

దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సమయం ఆసన్నమైంది. పశ్చిమ బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి




## తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్.. సార్ట్ రాజకీయాలకు విజయ్ పార్టీ సిద్ధం

### తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందన్న అంచనాలు

### ఎమ్మెల్యేలు చేజారకుండా నటుడు విజయ్ ముందస్తు వ్యూహాలు

### కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంచాలని ఈసీని కోరిన టీవీకే



## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

### ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ

### సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ

### జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

### విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక




తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.

# ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు... ఏమిటీ టెక్నాలజీ...?

(మొదటి పేజీ తరువాయి)

ఆప్టిక్ గైడెడ్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్లతో దాడులకు పాల్పడుతూ ఇజ్రాయెల్ సైన్యాన్ని (ఐడీఎఫ్) ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల జరిపిన ఇటువంటి దాడిలోనే 19 ఏళ్ల ఐడీఎఫ్ సార్జెంట్ ఇడాన్ ఫూక్స్ మరణించగా, మరికొందరు సైనికులు గాయపడ్డారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను హిజ్బుల్లానే స్వయంగా విడుదల చేసింది. సాధారణంగా డ్రోన్లను రేడియో సిగ్నల్స్ ద్వారా నియంత్రిస్తారు. ఇజ్రాయెల్ తన సాంకేతికతతో ఆ సిగ్నల్స్‌ను జామ్ చేసి డ్రోన్లను నిర్వీర్యం చేస్తుంది. అయితే, హిజ్బుల్లా వాడుతున్న ఈ కొత్త డ్రోన్లు ఆపరేటర్‌కు ఒక సన్నని ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌తో అనుసంధానమై ఉంటాయి. దాదాపు 15 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కేబుల్ కంటికి కనిపించకపోవడంతో, డ్రోన్‌ను గుర్తించడం, దానిపై దాడి చేయడం ఇజ్రాయెల్ సైన్యానికి కష్టంగా మారింది. చైనా లేదా ఇరాన్ నుంచి తెప్పించిన ఈ డ్రోన్లకు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో వాడిన ఫైబర్ ఆప్టిక్ పరిజ్ఞానాన్ని హిజ్బుల్లా జతచేసింది. ఈ డ్రోన్లు చాలా చిన్నవిగా ఉండి, గ్రెనేడ్ల వంటి పేలుడు పదార్థాలను మోసుకెళతాయి. వీటిని "చౌకైన, అదృశ్య, కచ్చితమైన కిల్లర్లు"గా అభివర్ణిస్తున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ఇజ్రాయెల్ సైన్యం సరిహద్దుల్లో వలలు, ఇతర భౌతిక అడ్డంకులు ఏర్పాటు చేస్తోంది. ఎలక్ట్రానిక్ యుద్ధంలో ఆరితేరినప్పటికీ, ఈ తక్కువ ఖర్చు ఆయుధం తమకు పెను సవాల్‌గా మారిందని, దీనిని ఎదుర్కొనేందుకు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నామని ఇజ్రాయెల్ అధికారులు అంగీకరిస్తున్నారు.

# తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్.. సార్ట్ రాజకీయాలకు విజయ్ పార్టీ సిద్ధం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ఒక రోజు ముందుగానే రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో నటుడు సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (ుఎఖ) పార్టీ అప్రమత్తమైంది. ఫలితాల అనంతరం తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా ఉండేందుకు 'రిసార్ట్ రాజకీయాలకు' సిద్ధమవుతోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం గెలిచిన ఎమ్మెల్యేలను మహాబలిపురం సమీపంలోని పూంజేరిలో ఉన్న ఓ ప్రైవేట్ రిసార్టుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 100 మందికి పైగా బస చేసేందుకు వీలుగా ఈ రిసార్టును సిద్ధం చేయాలని విజయ్ పార్టీ ముఖ్య నేతలకు సూచించినట్లు తెలిసింది. మే 4న ఫలితాలు వెలువడిన వెంటనే గెలిచిన అభ్యర్థులను ఇక్కడికి తరలించనున్నారు. గతవారం ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత విజయ్ తన పార్టీ అభ్యర్థులతో సమావేశమయ్యారు. గెలిచిన తర్వాత ఎవరూ ఎక్కడికీ వెళ్లవద్దని, వెంటనే పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి రావాలని ఆయన స్పష్టం చేశారు. దీంతో పాటు, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ వింగ్‌ను కూడా అప్రమత్తం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరాల్సిందిగా పార్టీ జనరల్ సెక్రటరీ ఆధవ్ అర్జునను విజయ్ ఆదేశించారు. మరోవైపు, అధికార డీఎంకే మాత్రం తాము అతిపెద్ద పార్టీగా అవతరించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తోంది.

# మామూళ్లు.. ఇక్కడ మామూలే..!

(మొదటి పేజీ తరువాయి)

కాపాడడంలో అట వీశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ పొలాలను రెవెన్యూ అధికారులు పేదలకు పట్టాలిస్తూ పోయారు. గతంలో 2,000 ఎకరాలుగా ప్రతిపాదించిన ఫారెస్ట్ ప్రస్తుతం 180 ఎకరాలకు కుంచించుకుపోయింది. కాగా, అవి , పట్టా భూమి కాదు అటవీ భూములంటూ అటవీ శాఖ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. మైనింగ్ నిర్వాహకులు పట్టా భూములంటూ అటవీ భూములకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించగా అసలు విషయం బయటపడిం ది. తదనంతరం రిజర్వ్ ఫారెస్ట్‌లో జరుగుతున్న అక్రమ గనుల తవ్వకాలను అధికారులు నిలిపేశారు. లీజు గడువు ముగిసినా రెన్యువల్‌కు మైనింగ్ నిర్వాహకులు దరఖాస్తు చేసుకోగా.. గనుల శాఖ అధికారులు లీజును రెన్యువల్ చేశారు. అటవీ భూములని తెలిసీ లీజును రెన్యువల్ చేయడం పై జిల్లా అటవీ శాఖ అధికారులు మైనింగ్ అధికారులకు మైనింగ్‌కు సంబంధించి రెన్యువల్ చేయడంపై మైనింగ్ అధికారుల పై విమర్శలున్నాయి. లీజు రెన్యువల్‌కు రూ. లక్షల్లో మైనింగ్ అధికారులు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి.

**అక్రమ దందాకు అధికారుల అండ..!**

జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి దందాను రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన కొందరు అధికారులు దగ్గరుండి నడిపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో మొరం, ఒక్కో ఎర్రమట్టి లారీకి ఇంత చెల్లించాలని రేటు ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఎర్రమట్టి దందా రెవెన్యూ, పోలీసు అధికారుల కనుసన్నుల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే ఎర్రమట్టిని తరలిస్తున్నా వారు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. నిజామాబాద్ జిల్లా సెగ్మెంట్‌లోని ఓ మండలంలో పనిచేసే ఓ రెవెన్యూ ఉద్యోగి ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ.. రాత్రయితే అక్రమ ఎర్రమట్టి తరలింపు జరిగే ప్రాంతాల్లో ఉంటూ దగ్గరుండి నడిపిస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం సదరు తహసీల్దార్‌కు తెలిసినా పట్టించుకోవడంలేదని.. ఈ వసూళ్లలో ఆయనకు వాటా ఉన్నదనే ప్రచారంలో ఉన్నది. ఇటీవల మోపాల్, మండలం సెగ్మెంట్‌లోని గ్రామంలో అక్రమంగా ఎర్రమట్టి దందా నడిపిస్తుండగా పోలీసులతో అక్రమ దందా సమాధానమిచ్చినట్లు జిల్లాలో జోరుగా చర్చ జరుగుతున్నది.

# 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికలు: కౌంటింగ్... బెంగాల్, తమిళనాడుపైనే అందరి దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు (మే 4) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం 823 అసెంబ్లీ స్థానాల భవితవ్యాన్ని తేల్చే ఈ లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఏప్రిల్ నెలలో పలు దశల్లో ఈ రాష్ట్రాల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

హోరాహోరీ పోరు.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

ఈ ఐదు రాష్ట్రాల్లో అందరి దృష్టి పశ్చిమ బెంగాల్, తమిళనాడుపైనే కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నడిచింది. టీఎంసీ 200కు పైగా సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుండగా, చాలా ఎగ్జిట్ పోల్స్ బీజేపీ విజయం సాధించే అవకాశం ఉందని అంచనా వేశాయి. మరోవైపు, తమిళనాడులో అధికార డీఎంకే కూటమి మరోసారి అధికారం నిలబెట్టుకోవాలని చూస్తుండగా, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) రంగ ప్రవేశంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కొన్ని పోల్స్ టీవీకే ఆధిక్యం కనబరుస్తుందని అంచనా వేయడం గమనార్హం. ఇక కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్‌ను కాదని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికారం దక్కవచ్చని పోల్స్ చెబుతున్నాయి. అసోంలో హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని బీజేపీ కూటమి సునాయాసంగా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమికే విజయావకాశాలున్నాయని అంచనాలు వెలువడ్డాయి.

తమిళనాడులో భారీ ఏర్పాట్లు

తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపు కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 62 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, 8:30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఈ ప్రక్రియ కోసం సుమారు 1.25 లక్షల మంది సిబ్బందిని, లక్ష మంది పోలీసులను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. బయటి వలయంలో స్థానిక పోలీసులు, గేట్ల వద్ద రాష్ట్ర సాయుధ పోలీసులు, కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర సాయుధ పోలీసు బలగాలు పహారా కాయనున్నాయి. తొలిసారిగా, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు వ్యవస్థ ద్వారా మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక చర్యలు

పశ్చిమ బెంగాల్‌లోనూ ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 77 కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. అయితే, ఫాల్టా నియోజకవర్గంలో మే 21న రీపోలింగ్ ప్రకటించినందున, సోమవారం 294 స్థానాలకు గాను 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఫాల్టా ఫలితాలు మే 24న వెలువడనున్నాయి. బెంగాల్‌లో కూడా మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. కౌంటింగ్ రూమ్‌లలోకి కేవలం కేంద్ర బలగాలను, బయట రాష్ట్ర, కేంద్ర బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. 2021 ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రాష్ట్రంలో 700 కంపెనీల కేంద్ర బలగాలను కొనసాగించాలని ఈసీ నిర్ణయించింది. మొత్తం మీద, సోమవారం ఉదయం లెక్కింపు ప్రారంభమై, సాయంత్రానికి ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఇరాన్ డీల్‌పై ట్రంప్ సమీక్ష... అయినా దాడులు తప్పవంటూ హెచ్చరిక!

- ఇరాన్‌తో ఒప్పందంపై తనకు వివరించారని తెలిపిన డొనాల్డ్ ట్రంప్
- పూర్తి వివరాలు చూశాకే నిర్ణయం తీసుకుంటానని స్పష్టీకరణ
- ఇరాన్ దురుసుగా ప్రవర్తిస్తే సైనిక దాడులు తప్పవని హెచ్చరిక
- పాకిస్థాన్ ద్వారా అమెరికాకు ప్రతిపాదనలు పంపిన ఇరాన్
- అణ్వస్త్ర కార్యక్రమంపై చర్చలను వాయిదా వేయాలని ఇరాన్ ప్రతిపాదన

ఇరాన్‌తో ఒప్పందానికి సంబంధించిన కాన్సెప్ట్‌పై తనకు వివరించారని, అయితే తుది ప్రతిని పరిశీలించాకే నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అదే సమయంలో టెహ్రాన్ దుందుడుకుగా ప్రవర్తిస్తే సైనిక చర్యకు వెనుకాడబోమని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఫ్లోరిడా నుంచి మియామి వెళ్లే ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. "ఒప్పందానికి సంబంధించిన కాన్సెప్ట్‌ను వారు నాకు వివరించారు. ఇప్పుడు పూర్తి వివరాలతో కూడిన ప్రతిని ఇవ్వనున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, చర్చలకు సిద్ధమంటూనే ఒత్తిడిని కొనసాగించే ద్వంద్వ వైఖరిని వాషింగ్టన్ అవలంబిస్తోంది. ఇరాన్‌పై తిరిగి దాడులు చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ అంశంపై తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో కూడా ట్రంప్ స్పందించారు. "గత 47 ఏళ్లుగా ప్రపంచానికి, మానవాళికి ఇరాన్ చేసిన నష్టానికి ఇంకా తగిన మూల్యం చెల్లించలేదు. కాబట్టి వారు పంపిన ప్రణాళిక ఆమోదయోగ్యంగా ఉంటుందని నేను ఊహించలేను" అని ఆయన పోస్ట్ చేశారు. తమ ప్రతిపాదనను పాకిస్థాన్ ద్వారా ఇరాన్ అమెరికాకు పంపింది. ఈ డీల్‌కు అంగీకరిస్తే కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను పునరుద్ధరిస్తామని, అమెరికా దిగ్బంధనానికి ముగింపు పలుకుతామని ఇరాన్ తెలిపింది. అయితే, తమ అణు కార్యక్రమంపై చర్చలను తదుపరి దశకు వాయిదా వేయాలని ఇరాన్ కోరుతోంది. ఈ ప్రతిపాదనను ట్రంప్ గతంలో తిరస్కరించారు. దౌత్యపరంగా చర్చలకు కట్టుబడి ఉన్నామని, కానీ ఎలాంటి సైనిక చర్యకైనా దీటుగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధికారులు స్పష్టం చేశారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కరీంనగర్‌లో కాల్పుల కలకలం.. బంగారు ఆభరణాల దోపిడీ




**మన దునియా,కరీంనగర్:మే 03**

కరీంనగర్ నగర నడిబొడ్డున పట్టపగలే సాయుధ దోపిడీ జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రముఖ పీఎంజే జ్యువెలరీ షోరూమ్ లక్ష్యంగా చేసుకుని దుండగులు జరిపిన ఈ కాల్పుల ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది.

**సినీ ఫక్కీలో దోపిడీ**

కరీంనగర్‌లోని ప్రధాన రహదారిపై ఉన్న పీఎంజే జ్యువెలరీ షాపులోకి ఈరోజు (ఆదివారం) ఉదయం 10 గంటలకు నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. కస్టమర్ల ముసుగులో వచ్చిన వీరు, లోపలికి రాగానే ఆయుధాలు తీసి సిబ్బందిని బెదిరించారు.

**కాల్పుల కలకలం..**

షాపు సిబ్బంది అడ్డుకోవడానికి ప్రయత్నించగా, దొంగలు తమ వద్ద ఉన్న తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల శబ్ధంతో షోరూమ్ లోపల ఉన్నవారంతా భయంతో పరుగులు తీశారు. దుండగుల దాడిలో ఐదుగురు షోరూమ్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. భద్రతా సిబ్బందిని, సేల్స్ మెన్‌లను భయభ్రాంతులకు గురిచేసిన దొంగలు, షోరూమ్‌లో ప్రదర్శనకు ఉంచిన భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను దోచుకుని పారిపోయారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇద్దరినీ కరీంనగర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించగా.. మరో వ్యక్తి మధుకర్‌ను హైదరాబాద్‌కు తరలించారు.

**పోలీసుల చర్యలు..**

కాల్పుల ఘటన గురించి సమాచారం అందిన వెంటనే కరీంనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు షోరూమ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. జ్యోతి నగర్ గల్లీ నుంచి పారిపోయే క్రమంలో దొంగలు బైకుపై నుంచి కిందపడ్డారు. కంగారులో రెండు బులెట్స్, ఒక మ్యాగజైన్‌ను అక్కడే వదిలేశారు. పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. ఇది దర్యాప్తులో అత్యంత కీలక ఆధారంగా మారనుంది. దోపిడీ దొంగలు ఎటువైపు వెళ్లారు, ఏ వాహనంపై వచ్చారనే విషయాన్ని తెలుసుకోవడానికి నగరంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

**నగరంలో హై అలర్ట్**

ఈ ఘటనతో కరీంనగర్ జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరం నుంచి బయటకు వెళ్లే అన్ని రహదారులపై తనిఖీలు చేస్తున్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. పట్టపగలే, రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి దోపిడీ జరగడం సంచలనంగా మారింది. దోపిడీ దొంగలు అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన వారా లేక స్థానికులా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు..

# తెలంగాణ కాంగ్రెస్ నేతలపై బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు



**మన దునియా,సంగారెడ్డి,మే 03**

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సంగారెడ్డిలో జిల్లా బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ ప్రభుత్వం బతుకుతోందన్నారు. రాష్ట్రంలో నిధుల లేవని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో రైతు బతుకుతున్నాడంటే అందుకు కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు.కాంగ్రెస్ నేతలు చిప్ప చేతిలో పట్టుకుని నిధుల కోసం ఢిల్లీకి పోయి కేంద్ర మంత్రులను కలుస్తున్నారని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. వారే హైదరాబాద్ వచ్చి మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తారని పేర్కొన్నారు. మరి చిప్ప చేత పట్టుకొని ఢిల్లీకి ఎందుకు పోతున్నారో? సమాధానం చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూటిగా నిలదీశారు. తెలంగాణకి ప్రధాని మోదీ ఏం చేశారని కొంత మంది విమర్శిస్తున్నారన్నారు. కాళేశ్వరం కూలిపోయిన తర్వాత తెలంగాణలో ఇంకా ఎక్కువ వరి పంట పండుతోందని వివరించారు. దేశంలోనే తెలంగాణ నుంచే అత్యధిక ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.దేశంలోనే ఎక్కువ యూరియా తెలంగాణకు కేటాయిస్తున్నామని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. యుద్ధ సంక్షోభం కారణంగా పెట్రోల్ ధరలు తప్పనిసరిగా పెరుగుతాయన్నారు. ప్రపంచంలో పెట్రో ధరలు పెంచని ఏకైక దేశం భారత్ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మే 10వ తేదీ హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 10 లక్షల మందితో సభ నిర్వహిస్తామన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ సారి బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. సోమవారం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయన్నారు. వీటితో దేశవ్యాప్తంగా సంబరాలు మార్మోగడం ఖాయమని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు..

# ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**మన దునియా, వాజేడు ,మే 3**





వెంకటాపురం మండలంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు గారు పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లులురిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఇందులో ఇందిరమ్మ ఇల్లులు నిర్మించిన వారి వివరాలు జైన్ సంధ్య పాత్ర పురం గ్రామం. గడ్డం శృతి వెంకటాపురం గంగిబోయిన ఎర్రయ్య వెంకటాపురం కొండపర్తి గాయత్రి వెంకటాపురం అను వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం వారి సొంతింటి కల నెరవేరిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి వారి మంత్రివర్గానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి అభినందనలు తెలియజేశారు దీనిలో భాగంగా బాలసాని లక్ష్మీనారాయణ వెంకటాపురం కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు

## ఢిల్లీలో ఘోర విషాదం.. ఏసీ పేలుడు ఒకే కుటుంబానికి చెందిన 9 మంది మృతి




**మన దునియా,న్యూఢిల్లీ: మే 03**

దేశ రాజధాని ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో అమర్చిన ఎయిర్ కండిషనర్ (ఏసీ) అకస్మాత్తుగా పేలిపోవడంతో మంటలు వేగంగా వ్యాపించి, రెండో అంతస్తు మొత్తాన్ని కమ్మేశాయి.ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 9 మంది సజీవదహనమయ్యారు. మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్నవారికి బయటపడే అవకాశం లేకుండా పోయింది. ఘటనలో పలువురు గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణాలను పణంగా పెట్టి సుమారు 15 మందిని రక్షించారు. గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏసీ పేలుడే అగ్నిప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ ఘటనతో ప్రాంతంలో ఆందోళన నెలకొంది. నిపుణులు నాసిరకం ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

## కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

**మన దునియా,నిజామాబాద్,మే 03 ని**




జామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని ఆయన ప్రకటించారు. పసుపు రైతులకు మంచి మద్దతు ధర లభిస్తోందంటే దానికి కారణం ప్రధాని మోదీ మాత్రమేనని స్పష్టం చేశారు.'కేసీఆర్‌కు మతిభ్రమించింది. నమ్మిన నాయకులను మోసం చేయడం ఆయనకు అలవాటు. బీఆర్‌ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డిని కూడా కేసీఆర్ మోసం చేస్తారు, కేసీఆర్ శకం ముగిసిపోయింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ స్థాయిలో మత్తు పదార్థాలను సరఫరా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలనపై పట్టు లేదు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా మరచిపోయారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్రస్థాయిలో జాప్యం జరుగుతోంది. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను వారం రోజుల్లోగా కొనుగోలు చేయాలని బీజేపీ అల్టిమేటం జారీ చేసింది. సరైన సమయంలో కొనుగోళ్లు జరగకపోతే రాష్ట్రంలో రైతాంగం నుంచి పెద్దఎత్తున ఉద్యమం వస్తుంది' అని అన్నారు..

## వైభవంగా బండ్ల గణేష్ కుమార్తె జనని నిశ్చితార్థం..

**హాజరైన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ**


**మన దునియా హైదరాబాద్,మే 03**




ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె జనని నిశ్చితార్థ వేడుక ఇవాళ (మే 3, 2026) అత్యంత వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకకు పలువురు రాజకీయ, సినీ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకకు చేరుకున్న వేమూరి రాధాకృష్ణకు బండ్ల గణేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన నిశ్చితార్థం చేసుకుంటున్న జంటకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు రాధాకృష్ణకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. వేదికపై ఉన్న కొత్త జంటను రాధాకృష్ణ ఆశీర్వదించి, వారితో కలిసి ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ బండ్ల గణేష్ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఆయనతో పాటు కేశినేని చిన్ని, సినీ దర్శకులు రాఘవేంద్రరావు తదితరులు విచ్చేసి బండ్ల గణేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తన కుమార్తె వేడుకలో బండ్ల గణేష్ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. వచ్చిన అతిథులను స్వయంగా ఆహ్వానిస్తూ వేడుక అంతటా చురుగ్గా పాల్గొన్నారు. బంధుమిత్రులు, సన్నిహితుల మధ్య ఈ కార్యక్రమం ఎంతో కోలాహలంగా సాగింది..

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్: హరీశ్ రావు



మన దునియా,సిద్దిపేట,మే 03

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం జిల్లాలోని మల్లారం వద్ద సిద్దిపేట-కరీంనగర్ రాజీవ్ జాతీయ రహదారిపై ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా హరీశ్ రావు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. 28 రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. పొద్దుతిరుగుడు, మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు చెబుతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. వడ్లు పండించిన రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వడ్లు కొన్నట్లే.. ప్రస్తుతం కూడా వాటిని కొనుగోలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్లు ప్రారంభించినా.. ధాన్యం కొనుగోలు జరపడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వడ్లు కొనుగోలు కోసం ఆందోళన చేస్తున్న రైతులు వడదెబ్బ కారణంగా వరి కుప్పలపై చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డ కాదని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు..

## అవినీతి అక్రమాల పై కథనాలు రాస్తే.. దాడులు చేయడం ఏంటి..?

**పాత్రికేయుడు పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

మన దునియా,అనంతపురం:మే 03



అవినీతి అక్రమాల పై గత రెండు రోజులుగా వార్తా కథనాలు రాస్తున్న మనం దినపత్రిక పాత్రికేయుడు లక్ష్మీనారాయణపై శ్రీ గీతం కళాశాల చైర్మన్ మనిషా నయార్ దాడిని త్రీవరంగా ఖండిస్తున్నాం... బాధితురాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పి ఎస్ యు విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, మనం దినపత్రిక లక్ష్మీనారాయణ అనంతపురంలోని శ్రీ గీతం జూనియర్ కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై కథనాలు రాసినందుకు ఆ యాజమాన్యం జీర్ణించుకోలేక వారి గుండాలతో శనివారం అనంతపురంలోని లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేసి, భయభ్రాంతులకు గురిచేసి కాళ్లు మొక్కించుకోవడం సంఘటనలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ సందర్భంగా మంజుల నరేంద్ర మాట్లాడుతూ..ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు..వార్తా కథనం తప్పు అని మీరు భావిస్తే వ్రాసిన పాత్రికేయుడు పైన, ఆ పత్రిక యాజమాన్యం పై మీరు లీగల్ గా చర్యలు తీసుకోవచ్చున్నారు. అలాకాకుండా మీరు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని విచ్చలవిడిగా కొట్టి భయభ్రాంతులకు గురి చేయడం. ముమ్మాటికి నేరమన్నారు. ఒక దళిత విలేఖరిని చేతగాని వాడని ఇలా హింసించి కొట్టడం చాలా బాధాకరమని దుయ్యబట్టారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచినందుకు ఇలాంటి చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. పాత్రికేయులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మనం దినపత్రిక పాత్రికేయుడు పై దాడికి దిగిన బాధితులను చట్ట పరంగా శిక్షించి... ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆ విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు....

## ఆంజనేయ స్వామి విగ్రహానికి డబ్బులతో అలంకరణ



హనుమకొండలోని పద్మాక్షమ్మ ప్రసన్న ఆంజనేయ స్వామి కి ఈరోజు ఉదయం ఆంజనేయ స్వామి విగ్రహానికి డబ్బులతో అలంకరణ అంగరంగ వైభోగంతో అలంకరించి తరువాత హనుమాన్ భక్తులు సంతోషంతో మురిసి పోయినారు మొత్తము డబ్బులు వచ్చేసి లక్ష రూపాయలు 100 రూపాయలు 50 రూపాయలు 20 రూపాయలు పది రూపాయలు అలంకరణకు అలరించడం హనుమాన్ భక్తులు అలంకరణ చేసి మురిసిపోయినారు ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా హనుమాన్ స్వాములందరికీ ఉండాలని కోరుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ దీక్షలు తీసుకొని హనుమాన్ జయంతి చాలా పెద్ద ఎత్తున జరుపుకుంటామని హనుమాన్ స్వాములు తెలియజేసినారు గుడి కమిటీ సభ్యులు కృష్ణస్వామి రవీందర్ స్వామి సుధాకర్ స్వామి మిగతా స్వాములు తదితరులు పాల్గొనడం జరిగింది

## చారిత్రక ప్రాంతాలను, పురాతన ఆలయాలను కేంద్రపురావస్తు శాఖ పరిధిలోకి తీసుకోవాలి.

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ఆర్ హెచ్ పి వినతి పత్రం.**



ఆలయాలు ఉన్న గుట్టలపై అక్రమ మైనింగ్ ఆగాలి అంటే ఆ ప్రాంతాలు పురావస్తు శాఖ ఆధీనంలో ఉండాలి.రాష్ట్రీయ హిందూ పరిషత్ దేవాలయ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చీకటి రాజు ఆధ్వర్యంలో ఈ రోజు వరంగల్ ఎం పి డాక్టర్. కడియం కావ్య గారిని కలిసి తెలంగాణ రాష్ట్రంలో మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న కాకతీయ వారసత్వ ప్రాంతాలు, పురాతన దేవాలయలు,గుట్టల పైన ఉన్న ఆలయాలు,కళాఖండాలను కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో చేర్చడానికి తమ వంతు కృషి చేయాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ హెచ్ పి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మండల భూపాల్ హాజరు కావటం జరిగింది. ఉమ్మడి జిల్లా దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పల్లపు అశోక్, రాష్ట్ర కార్యదర్శి కలకోటి శ్రీధర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్: జువెలరీలో కాల్పులు.. డీజీపీ ఆరా

మన దునియా,హైదరాబాద్:మే 03



కరీంనగర్: జువెలరీలో కాల్పులు.. డీజీపీ ఆరా కరీంనగర్లోని పీఎంజే జువెలరీ షాపులో జరిగిన కాల్పుల ఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై డీజీపీ సీవీ ఆనంద్ ఆరా తీశారు. సీపీ గౌస్ ఆలం ప్రత్యేక బృందాలతో నగరాన్ని అష్టదిగ్బంధనం చేశారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌లు, క్లూస్ టీమ్స్, టెక్నికల్ నిపుణుల సహాయంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. కాల్పుల్లో గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

# అర్ధరాత్రి మట్టి మాఫియా హంగామా

**గ్రామస్థుల ధైర్యానికి బెదిరింపుల జవాబు**

**100డయల్ కు 3.20 గంటలకు సమాచారం ఇస్తే గంటన్నర ఆలస్యంగా వచ్చిన పోలీసులు**

**కేసులు పెడతారు.. అంటూ వకాల్తా పుచ్చుకొని ఉల్టా దబాయింపులు**

**బైర్ ఖాన్‌పల్లిలో అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న ప్రజలు**

**స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ లీడర్ల దబాయింపు**

**ఎస్ఓటి పోలీసులు అలా - స్థానిక పోలీసులు ఇలా..**

మన దునియా,కేశంపేట, బైర్ ఖాన్‌పల్లి:మే 03

కేశంపేట మండలంలోని బైర్ ఖాన్‌పల్లి గ్రామంలో అక్రమ మట్టి రవాణా వ్యవహారం అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి సమీపంలో అర్ధరాత్రి వేళ భారీగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గుర్తించిన గ్రామస్థులు, పర్యావరణానికి మరియు వ్యవసాయ భూములకు నష్టం జరుగుతుందని ఆందోళనతో ముందుకు వచ్చి వాటిని అడ్డుకున్నారు. మట్టి అడ్డుకున్న వారు ఇచ్చినసమాచారం ప్రకారం, రాత్రి సుమారు 3:20 గంటలకు అత్యవసర నంబర్ 100కు సమాచారం ఇచ్చినప్పటికీ, పెట్రోలింగ్ లో ఉన్న పోలీసులు తెల్లవారుజామున 4 గంటల తర్వాత ఘటన స్థలానికి చేరుకున్నారని గ్రామస్థులు తెలిపారు. అప్పటికి నాలుగు మట్టి లోడ్ టిప్పర్లు, రెండు ఖాళీ టిప్పర్లు అక్కడ ఉన్నాయని చెప్పారు.ఇదిలా ఉండగా, మట్టి మాఫియాకు చెందిన వ్యక్తులు అక్కడికి చేరుకుని గ్రామస్థులతో వాగ్వాదానికి దిగారు. ఉద్రిక్త పరిస్థితుల్లో బలవంతంగా మట్టి లోడ్ ఉన్న టిప్పర్లను అక్కడి నుంచి తరలించుకెళ్లినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. మరోవైపు, సంఘటన స్థలానికి ఆలస్యంగా చేరుకున్న పోలీసులు, మట్టి లోడ్ టిప్పర్లు వెళ్లిపోయిన తరువాత అక్కడ ఉన్న ఖాళీ టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించకుండా గ్రామస్థులపైనే ఉల్టా కేసులు నమోదు చేస్తామని పెట్రోలింగ్ సిబ్బంది హెచ్చరించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కాపాడాల్సిన పోలీసులే ఇలా ప్రవర్తించడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన మట్టి మాఫియా దుశ్చర్యలకు నిదర్శనంగా మారింది. మహేశ్వరం మండలంకు చెందిన మట్టి మాఫియా దర్జాగా ఈ నియోజకవర్గంలో మట్టిని తరలించక పోతుంటే ఇక్కడి నాయకులు కొందరు స్థానికులు వారి వద్ద డబ్బులు తీసుకుని వారికి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. నష్టం జరుగుతుందని పర్యావరణం పాడైతుందని చెబుతున్న రైతులను గ్రామస్తులను స్థానిక నాయకులు తప్పుపడుతున్నారు. అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేసి గ్రామస్థులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమాచారం వచ్చిన సమయంలో తొమ్మిది రేకుల గ్రామ శివారులోని వాగులో ఉన్నట్టు అక్కడి నుండి బైర్ ఖాన్ పల్లికి 40 నిమిషాల వ్యవధిలో వెళ్ళినట్టు పెట్రోలింగ్ పోలీసులు తెలిపారు. పది కిలోమీటర్ల దూరం వెళ్ళడానికి అర్ధరాత్రి అంత సమయం పడుతుందా అని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మట్టి లోడ్ ఉన్న టిప్పర్లు వెళ్ళిన తర్వాతే అక్కడికి రావాలనే ఉద్దేశ్యంతో పోలీసులు ఆలస్యం చేసి ఉంటారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామస్థుల ధైర్యసాహసాలు ఒకవైపు ఉంటే, పోలీసుల నిర్లక్ష్యం మరోవైపు కనిపిస్తున్న ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి నిజానిజాలు వెలికితీయాల్సిన అవసరం ఉంది. ఒకవైపు మట్టి తరలింపు పై ఎస్ఓటి పోలీసులు ఇంత నిజాయితీగా దాడులు జరిపి వాటిని పట్టుకుంటుంటే ఇక్కడ స్థానిక పోలీసులు మాత్రం మట్టి మాఫియాకు ఊడిగం చేసినట్టు కనిపిస్తుందనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..



# పిడుగు పడి ఇల్లు దగ్ధం రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





మన దునియా, వాజేడు ,మే3

వెంటనే స్పందించి పిడుగు పడి ఇల్లు దగ్ధమైన వారి కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్మగూడెం మండలం ముసలమడుగు పూజారి రమేష్ ఇల్లు నిన్న సాయంత్రం వచ్చిన భారీ వర్షానికి పిడుగు పడి ఇల్లు దగ్ధమైన వారిని పరామర్శించి వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రెండో విడతలో ఇస్తామని భరోసా ఇచ్చినారు మరియు ఎమ్మెల్యే నిత్యవసర వస్తువులు మరియు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది దగ్ధమైన వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చి వారికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గారిని మండల నాయకులు అభినందించారు

మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం



# ప్రశాంతంగా ముగిసిన 'నీట్?'






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా జిల్లా కేంద్రంలో నీట్? యూజీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉదయమే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షకు 'నిమిషం' నిబంధన..నీట్ మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభమై ఐదు గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు రెండు మూడు గంటలు ముందుగానే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో 3,334 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 3,227 పరీక్షకు హాజరయ్యారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదనే నిబంధన ఉండడంతో విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో భద్రత..లిపోలీస్ కమిషనర్, సాయి చైతన్యఈ సందర్భంగా గిరిరాజ్ స్గవర్నమెంట్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సీపీ సాయిచైతన్య తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న పోలీసు సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బద్ధోబస్తు ఏర్పాటు



చేశారు. విద్యార్థులకు సూచనలు సలహాలు అందజేశారు. అలాగే పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్? సెంటర్లు, స్టేషనరీ దుకాణాలను మూసి వేయించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లకుండా ఆయా పరీక్ష కేంద్రాల సిబ్బంది విద్యార్థులను తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

# కేసీఆర్ శకం ముగిసింది..: ఎంపీ ధర్మపురి అర్వింద్?





**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి , మన దునియా:**

రాష్ట్రంలో కేసీఆర్? శకం ముగిసిందని.. ప్రజలు ఆయన గురించి ఆలోచించడం ఎప్పుడో మానేశారని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కేసీఆర్?కు మతి భ్రమించిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్? మాట్లాడారు. రాష్ట్రంలో అధోగతి పాలన రాష్ట్రంలో సీఎం రేవంత్?రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న పాలన పూర్తిగా అదుపు తప్పిందని అర్వింద్? విమర్శించారు. రాష్ట్రంలో కరెప్షన్? తప్ప వేరే ఏదీ జరగట్లేదని ఆయన మండిపడ్డారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్లు అందట్లేదని.. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వట్లేదన్నారు. జనాలను మోసం చేయడం తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ఇంకేమీ చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే భయపడుతున్నారని.. మంత్రులు అడ్డగోలు కమీషన్లు ఆశిస్తుండడంతో కాంట్రాక్టర్లు ఏ పనికి ముందుకు రావట్లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ రావాలంటే ప్రజలంతా మోదీకి మద్దతు పలకాలన్నారు.

**రూ. 8 వేల కోట్లతో అభివృద్ధి పనులు..**

రాష్ట్రంలో సుమారు రూ. 8 వేల కోట్ల నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారని ఎంపీ తెలిపారు. ఈనెల 10న ఆయా పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. నమ్మిన నాయకులను మోసం చేయడం కేసీఆర్?ను వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇటీవల బీఆర్?ఎస్?లో చేరిన జీవన్?రెడ్డిని సైతం కేసీఆర్? మోసం చేస్తారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్మినిస్ట్రేషన్ మీద పట్టు లేదని.. రాష్ట్రంలో రైతాంగం నుంచి ఉద్యమం రాబోతుందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్రస్థాయిలో జాప్యం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రూరల్? ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ధాన్యం కొనుగోళ్లపై కనీసం అవగాహన లేదన్నారు. వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆయన డిమాండ్? చేశారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకుడు సైదిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి?, ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యానారాయణ జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్? పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పలు జిల్లాలో భారీ వర్షం.. ఈదురుగాలుల బీభత్సం

**మన దునియా,నల్లగొండ,మే 03**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోబి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, ఈదురుగాలుల బీభత్సం వల్ల పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది.నల్లగొండ జిల్లాలో చాలా చోట్ల ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడిసి ముద్దయింది. హాలియా నుంచి నల్గొండ వెళ్ళే ప్రధాన రహదారిపై పలు చోట్ల విరిగిపడ్డ చెట్లు విరిగిపడ్డాయి. తిప్పర్తి మండలంలో అద్దంకి –నార్కట్ పల్లి ప్రధాన హైవేపై చెట్లు విరిగిపడటంతో అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.నకిరేకల్, కట్టంగూర్, కేతెపల్లి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. ఉమ్మడి వరంగల్, సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులుతో కూడిన భారీ వడగళ్ల వాన పడింది. భారీ వర్షాలకు చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.




# కరీంనగర్‌లో కాల్పుల ఘటనపై రాజకీయ దుమారం

**ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర డిమాండ్**






**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

కరీంనగర్ నగరంలో ఉన్న (పి ఎమ్ జె) జ్యూవెలర్స్‌లో జరిగిన దారుణ కాల్పుల ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో గాయపడిన సిబ్బందిని వేంకటాద్రి హాస్పిటల్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకా రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నగర నడిబొడ్డునే గన్ కల్చర్ పెరగడం, నేరస్తులు రెచ్చిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్‌లో 700 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేసిందని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో పరిస్థితులు అదుపు తప్పాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన ఇంటర్‌సెప్టర్ విధానం ద్వారా ప్రతి చౌరస్తాలో భద్రత బలోపేతం అయ్యేదని తెలిపారు.ప్రస్తుతం పోలీస్ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని, నగర పోలీస్ కమిషనర్ ప్రజా భద్రతపై దృష్టి పెట్టడం లేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆరోపించారు. గాయపడిన బాధితులకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన నలుగురి బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగర పోలీస్ కమిషనర్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, కాల్పులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. "నేను అసెంబ్లీలోనే సీపీ పనితీరుపై హెచ్చరించాను... కానీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈరోజు ఘటన ఆ నిర్లక్ష్యానికి సాక్ష్యం" అని వ్యాఖ్యానించారు. ప్రజల భద్రతను కాపాడలేని ప్రభుత్వం అధికారంలో ఉండే హక్కు లేదని, వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

## పత్రికా స్వేచ్ఛ దినోత్సవం



పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ పాత్రికేయులందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. పత్రికా స్వేచ్ఛ ద్వారా అవసరాలను భహ్యా ప్రపంచానికి తీసుకువచ్చి పరిష్కార దిశగా అడుగులు వేయడం అధికారుల దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుందని తద్వారా సులభతరంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాన్ని సూచిస్తుంది అని తెలిపారు. అలాంటి సందర్భాల్లో పత్రికా స్వేచ్ఛను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అడ్డుకున్నట్టే అని తెలిపారు. పత్రికా స్వేచ్ఛ ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తద్వారా హక్కులు చట్టాలు వినియోగించుకోవచ్చని తెలిపారు. హక్కులకు భంగం కలిగినప్పుడు వ్యవస్థల ముందు తీసుకు వెళ్ళటంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమని తెలిపారు. కొన్ని సందర్భాలలో కఠినమైన పరిస్థితులకు కూడా ప్రాణాలకు తెగించి నిజాన్ని సమాజం ముందు పెడుతున్న పాత్రికేయులందరినీ పరిరక్షించుకోవాల్సిన అటువంటి బాధ్యత ప్రజలందరికీ ఉంటుందని తెలిపారు. పత్రిక స్వేచ్ఛ ద్వారా ప్రజల అవసరాలు జీవన విధనాలు అవసరాలు భాహ్యా ప్రపంచానికి తెలపడం ద్వారా మంచి ఆలోచనలు కలిగినటువంటి వ్యక్తులు ఆయ అవసరాలరీత్యా దానికి అనుకూలంగా స్పందిస్తూ సూచనలు చేస్తూ పరిష్కార మార్గం సులభతరం జరుగుతుంది అని సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. కొన్ని సందర్భాలలో పాత్రికేయులపై దాడి జరగడం బాధాకరమని అలాంటి వాటిని నివారించడానికి కఠినమైన చట్టలను అమలు చేయాలని కోరారు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా ప్రతిపాత్రికేయులందరికీ పత్రికా స్వేచ్ఛ శుభాకాంక్షలు తెలిపిన సామాజిక వేత యం. శ్రీనివాస్ కుమార్.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్రా పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# వేసవిలో చల్లని కబురు, తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన... రేపు ప్రాంతాలకు రెయిన్ అలర్ట్

**మన దునియా,హైదరాబాద్:మే 03**

తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణం కొనసాగుతుంది. వేసవిలో ఓవైపు భానుడి భగభగలు కొనసాగుతుండగా... మరోవైపు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని పలుచోట్ల వడగాళ్ల వానలు...ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. అయితే మరో రెండు, మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వేసవిలో ఎండల తీవ్రత మధ్య కురుస్తున్న వర్షాలు... వేసవి తీవ్రత నుంచి జనాలకు ఉపశమనం కలిగించగా, రైతులు మాత్రం చేతికి వచ్చిన పంట దెబ్బతింటుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల్లో సోమవారం రోజున వెదర్ ఏ విధంగా ఉండనుందనే దానిపై వాతావరణ శాఖ అంచనాలు ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం...ఐఎండీ హైదరాబాద్ విభాగం ప్రకారం... తెలంగాణలో రానున్న నాలుగైదు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదే సమయంలో రానున్న రెండు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి మార్పు ఉండదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే ఆ తర్వాత మూడు రోజులలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.సోమవారం (మే 4) రోజున రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్ కర్నూలు జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో



అలర్ట్ కూడా జారీ చేసింది.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే... ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతుందని వెల్లడించింది. కోస్తాంధ్రలో వర్షాలు కురుస్తాయని, రాయలసీమలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది.సోమవారం రోజున ఉత్తర కోస్తాంధ్రలోని కొన్ని చోట్ల తేలికపాటి వర్షాల నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్‌లో, రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

# దీక్ష విరమించిన జేఏసీ నాయకులు, హుజురాబాద్‌లో ఆందోళనకు ముగింపు






**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**

వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు వ్యతిరేకంగా గత 42 రోజులుగా కొనసాగుతున్న జేఏసీ దీక్షలు ఆదివారం విరమించబడ్డాయి. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, జిల్లా మంత్రులు మరియు ఇంచార్జి మంత్రికి సమస్యను వివరిస్తూ, ఈ ప్రాజెక్ట్‌ను హుజురాబాద్‌కు అనుమతించవద్దని స్పష్టంగా తెలియజేశామని తెలిపారు. ప్రాజెక్ట్ స్థల మార్పిడిపై పట్టుదలగా ప్రభుత్వ పెద్దలను ఒప్పించే దిశగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.హుజురాబాద్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను ముందుంటానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ప్రజలకు హాని చేసే ఏ నిర్ణయాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని మరోసారి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలూ చేయలేదని తెలిపారు.దీక్ష రెండో రోజునే తాను సంఘీభావం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, హుజురాబాద్ అభివృద్ధి, ఇమేజ్ కాపాడటమే తన లక్ష్యమని చెప్పారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింత సుందరీకరణ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ప్రణవ్ పేర్కొన్నారు.ఇక 42 రోజుల పాటు దీక్షలకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం స్పందనతో సంతోషం వ్యక్తం చేస్తూ దీక్షలను విరమించినట్లు ప్రకటించారు.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# విజయ్ 'జన నాయగన్' లీక్... నిర్మాతలకు ఎంత నష్టమో తెలుసా?



విజయ్ 'జన నాయగన్' సినిమాకు పైరసీ దెబ్బ

రిలీజ్‌కు ముందే ఆన్‌లైన్‌లో హెచ్‌డీ ప్రింట్ లీక్

రద్దయిన రూ.120 కోట్ల ప్రైమ్ వీడియో ఒప్పందం

నిర్మాతలకు సుమారు రూ.70 కోట్ల నష్టం అంచనా

మే 8న సినిమా విడుదలకు సన్నాహాలు

కోలీవుడ్ స్టార్ హీరో, దళపతి విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే భారీ సంక్షోభంలో చిక్కుకుంది. సినిమా పూర్తి హెచ్‌డీ ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో నిర్మాతలు సుమారు రూ.70 కోట్ల మేర నష్టపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా ఏప్రిల్ 9న పైరసీకి గురైంది. దీని ఫలితంగా, సినిమా పోస్ట్-థియేట్రికల్ హక్కుల కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ ప్రైమ్ వీడియోతో కుదుర్చుకున్న రూ.120 కోట్ల భారీ ఒప్పందం రద్దయింది. లీక్ తర్వాత నిర్మాతలు మరో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను సంప్రదించగా, కేవలం రూ.50 కోట్ల ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ డీల్ విలువ పడిపోవడంతోనే నిర్మాతలకు పెద్ద దెబ్బ తగిలింది. ఈ ఘటనపై చిత్ర యూనిట్ చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. లీకైన కంటెంట్‌ను షేర్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. పైరసీని తీవ్రంగా ఖండిస్తూ చిరంజీవి, శివకార్తికేయన్, జీవీ ప్రకాశ్ కుమార్, కార్తీక్ సుబ్బరాజ్ వంటి సినీ ప్రముఖులు చిత్ర బృందానికి మద్దతుగా నిలిచారు. సినిమాను థియేటర్లలోనే చూసి గౌరవించాలని కోరారు. విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు ఇదే చివరి సినిమా కావచ్చనే ప్రచారంతో 'జన నాయగన్'పై భారీ అంచనాలున్నాయి. సెన్సార్, ఇతర కారణాలతో పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రాన్ని మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## బండ్ల గణేశ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు వెంకయ్యనాయుడు, లగడపాటి రాజగోపాల్ సహా ప్రముఖులు హాజరు

ఆదివారం ఉదయం జనని, సూర్యతేజ నిశ్చితార్థ వేడుక

రాఘవేంద్రరావు, బ్రహ్మానందం, శ్రీను వైట్ల తదితర సినీ ప్రముఖులు హాజరు

వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ, సినీ ప్రముఖులు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె జనని నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజతో జనని వివాహం జరగనుంది. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన నిశ్చితార్థ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై, కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, స్టార్ కమెడియన్ బ్రహ్మానందం, దర్శకుడు శ్రీను వైట్ల, శివాజీ, కోన వెంకట్, సి. కల్యాణ్, విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తదితరులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు విచ్చేశారు.





# రాజకీయ నిరసనల్లో జంతువుల వాడకంపై రష్మీ ఫైర్: ట్రోలర్లకు గట్టి కౌంటర్!

ఎడ్లబండిపై ఆటోను ఉంచి ర్యాలీ నిర్వహించిన వైసీపీ నేత అభినయ్ రెడ్డి

రాజకీయ ప్రచారం కోసం జంతువులను హింసించడం హేయమైన చర్య అన్న రష్మీ

తాను ఏ పార్టీకి వ్యతిరేకి కాదని వెల్లడి

ప్రముఖ యాంకర్ రష్మీ గౌతమ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా తిరుపతిలో వైసీపీ నేత అభినయ్ రెడ్డి (భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు) ఆటోను ఎడ్లబండిపై ఉంచి ర్యాలీ నిర్వహించడాన్ని ఆమె తప్పుబట్టారు. రాజకీయ ప్రచారం కోసం మూగజీవాలను హింసించడం హేయమైన చర్య అని ఆమె మండిపడటంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. దీనిపై రష్మీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఘాటు సమాధానమిచ్చారు. తాను ఏ మతానికో లేదా రాజకీయ పార్టీకో వ్యతిరేకిని కాదని, కేవలం జంతువులపై జరిగే క్రూరత్వాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని స్పష్టం చేశారు. గతంలో జంతుబలుల గురించి మాట్లాడినా, ఏనుగులపై జరిగే హింసను ప్రశ్నించినా తనను తిట్టారని, చివరకు దేశద్రోహి అని కూడా పిలిచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ అయితే జంతు సంక్షేమం కోసం నిజాయతీగా కృషి చేస్తుందో, ఆ పార్టీకి తాను బహిరంగంగా మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. అనవసర విమర్శలు మానేసి జరుగుతున్న హింసను ఆపడానికి ప్రయత్నించాలని ట్రోలర్లకు హితవు పలికారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com